70 ఏండ్లు పైబడిన వారికీ 'ఆయుష్మాన్'
ఆదాయంతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు
పీఎం గ్రామ్ సడక్ నాలుగో విడతకు క్యాబినెట్ ఆమోదం › 11



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA



మండలి ప్రతిపక్ష నేతగా సిరికొండ
గెజిట్ విడుదల చేసిన శాసనసభ కార్యదర్శి › 5

గురువారం THURSDAY 12.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 98 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

గురువారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-20. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 11-32 వరకు. నక్షత్రం: మూల రాత్రి 9-53 వరకు. వర్జ్యం: రాత్రి 8-15 నుంచి రాత్రి 9-53 వరకు. రాహుకాలం: పగలు 1-43 నుంచి పగలు 3-15 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-09 నుంచి ఉదయం 10-58 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-03 నుంచి పగలు 3-52 వరకు. అమృతకాలం: పగలు 3-20 నుంచి సాయంత్రం 4-58 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline


## కోర్టుకెళ్లినా వదలం కూల్చేసుడే

- ఆక్రమణదారులెవరైనా హైడ్రా వదలిపెట్టదు
- స్వచ్ఛందంగా ఆక్రమణలను విడిచిపెట్టి వెళ్లండి
- మూసీ పరీవాహక బాధితులకు డబుల్‌బెడ్రూం
- 27 రోజుల్లో రూ.18 వేల కోట్ల రుణమాఫీ
- ఎస్సైల దీక్షాంత్ పరేడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

*రూపాయి రూపాయి జమ చేసుకుని అమాయకులు ఇండ్లు కట్టుకుంటే.. పెద్ద పెద్ద జేసీబీలు తీసుకొని వెళ్లి ఉన్నపళంగా నేలమట్టం చేయాల్సిన అవసరం ఉన్నదా? వాళ్లేమైనా దేశద్రోహం చేసింన్రా? అక్రమమైతే చట్టపరంగా క్రమబద్ధీకరించాలి.*
*- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ టీవీ ఇంటర్వ్యూలో రేవంత్‌రెడ్డి*



హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): చెరువులు, కాల్వలను కబ్జా చేసిన ఆక్రమణదారులు ఎవరైనా సరే హైడ్రా వదలిపెట్టదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. చెరువులను చెరబట్టిన వారు ఎంతటి వారైనా జైలుకు పంపేందుకు కూడా వెనకాడబోమని పేర్కొన్నారు. ఆక్రమణదారులు కోర్టులకు వెళ్లినా, కోర్టు ఆర్డర్లను వెకేట్ చేయించి, అక్రమ నిర్మాణాలను కూల్చి తీరుతామని స్పష్టంచేశారు. బుధవారం తెలంగాణ పోలీసు అకాడమీలో 3వ బ్యాచ్ ఎస్సైల దీక్షాంత్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదలాలని, గౌరవంగా పక్కకు తప్పుకోవాలని ఆక్రమణదారులకు విజ్ఞప్తి › 3వ పేజీలో

### హైడ్రా అనుమతిస్తేనే ఇంటి నిర్మాణం!

- ఎన్‌వోసీ తప్పనిసరి చేస్తూ సర్కారు మెలిక?
- 'టౌన్‌ప్లానింగ్' నిర్వీర్యం దిశగా అడుగులు › 3

- ఈ పాప చేసిన పాపమేమి?



హైడ్రా కూల్చివేతలతో గూడు చెదిరిన సున్నంచెరువు బాధితులు.. శిథిలాల మధ్య ముక్కలైన బతుకుని వెతుక్కుంటున్నారు. ఇండ్లు నేలమట్టమై రోడ్డునపడిన కుటుంబాలు తాత్కాలికంగా వేసుకున్న టార్పాలిన్ల కింద తలదాచుకుంటున్నాయి. తానేం పాపం చేశానంటూ ఆమాయకపు చూపులతోనే ఈ పాప ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నట్టుంది కదూ.
(ఫొటో: ఎం గోపీకృష్ణ)

## కలికి మేడ భద్రం.. పేద బతుకు ఛిద్రం

### 'హైడ్రా'మాలో సామాన్యులే సమిధలు!

- 23 రోజుల్లో 262 చోట్ల కూల్చివేతలు
- ఒకట్రెండు చోట్ల తప్ప పేదలపైనే ప్రతాపం
- కూల్చినచోట వ్యర్థాలు తొలగించకుండానే భూమి స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటన
- సీఎం, కమిషనర్ ప్రకటనలతో గందరగోళం

**ఎన్‌హెచ్‌ఆర్సీకి సున్నం చెరువు బాధితులు**

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబరు 11 (నమస్తే తెలంగాణ ): విపత్తు నిర్వహణ, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం ఏర్పాటైన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పనితీరు రోజురోజుకూ వివాదాస్పదమవుతున్నది. పెద్దలు, పేదలు అనే తేడా లేకుండా ఆక్రమిత స్థలాల్లో ఉంటున్న వారిపై కఠినంగా వ్యవహరించాల్సిన హైడ్రా.. ఆచరణలో ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదనే › 3వ పేజీలో

### చెరువుల మ్యాపులు తవ్వుతున్న రంగనాథ్



- రేపటి కూల్చివేతలకు నేడు రంగం సిద్ధం
- శాటిలైట్ చిత్రాల కోసం ఎన్‌ఆర్‌ఎస్‌సీకి..
- విల్లాల కూల్చివేతలు ఆపండి
- › 5 దుండిగల్ కూల్చివేతలపై హైకోర్టు ఆదేశాలు

## రియల్ ఎస్టేట్ సర్వనాశనం

### ఇది రేవంత్ సర్కార్ పాపం

- హైడ్రా పేరిట ముఖ్యమంత్రి డ్రామాలు
- యూట్యూబ్‌ను చూస్తే సీఎంకు వణుకు
- 800 కోట్ల ఉపాధి నిధుల దారి మళ్లింపు
- పది నెలలుగా గ్రామాలకు పైసా లేదు
- కార్యదర్శులు అప్పుల పాలవుతున్నరు
- రైతు సురేందర్‌రెడ్డిది ప్రభుత్వ హత్యే
- వందశాతం రుణమాఫీకోసం పోరాటం
- సర్కారుపై మాజీ మంత్రి హరీశ్ ఫైర్



హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు శాపం

*రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదు. కేసీఆర్ హయాంలో విశ్వనగరంగా ఖ్యాతికెక్కిన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్.. కాంగ్రెస్ పాలనలో పూర్తిగా దెబ్బతిన్నది. రియల్‌ఎస్టేట్ రంగం సర్వనాశనమైంది.*
*-మీడియాతో మాజీ మంత్రి హరీశ్*



సిద్దిపేట, సెప్టెంబర్ 11( నమస్తే తెలంగాణ ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరుతో రాష్ట్రమంతటా రియల్ ఎస్టేట్ వ్యాపారం సర్వనాశనమైందని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని రేవంత్‌రెడ్డి దెబ్బతీశారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మండలాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తిగా తగ్గిపోయాయని, గతంలో రోజుకు 30 రిజిస్ట్రేషన్లు అయితే ఇప్పుడు నెలకు 30 కూడా కావడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం పట్టణాలు, గ్రామాలను గాలికి వదిలేసి › 3వ పేజీలో

### వేములవాడలో 'హైడ్రా' గుబులు?

- మూలవాగు పరీవాహకంలో అధికారుల సర్వే
- హైడ్రా తరహా కూల్చివేతలపై ప్రజల్లో టెన్షన్ › 3

## అసైన్డ్ భూమి ఔట్!

### 190 ఎకరాల పేదల భూములకు రెక్కలు



- నిబంధనలకు విరుద్ధంగా జోరుగా కొనుగోళ్లు
- ఖానాపూర్ భూముల్లో వాలిన కార్పొరేట్ కంపెనీ
- ఎకరా భూమికి రూ.15-50 లక్షల వరకు చెల్లింపు
- అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతున్న దందా
- చెక్కుల రూపంలో చెల్లిస్తున్న ఆరాధ్య హోలిస్టిక్
- రెవెన్యూ రికార్డులన్నీ మార్చేందుకు భారీ స్కెచ్

**సిటీ.. ఫ్యూచర్?**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ)/ఇబ్రహీంపట్నం: భూమిలేని నిరుపేదలకు గతంలో సర్కారు ఇచ్చిన భూములకు రెక్కలొచ్చాయి. సాగు చేసుకొని జీవనం సాగిస్తారని సదుద్దేశంతో ప్రభుత్వం ఇచ్చిన భూములు ఇప్పుడు కార్పొరేట్ కంపెనీల ధనదాహానికి అడ్డాగా మారాయి. నిబంధనలు అనుమతించకున్నా.. గుట్టుచప్పుడు కాకుండా పేదోళ్ల భూములు పెద్దోళ్లపరం అవుతున్నాయి. ఒకటీ రెండు కాదు.. ఏకంగా 190 ఎకరాల లావణి పట్టా భూముల్ని చేజిక్కించుకొని పట్టా భూమిగా మార్చేందుకు రంగం సిద్ధమైంది. బహిరంగ › 3వ పేజీలో



### ఎమార్ రీఎంట్రీ!


- గత కాంగ్రెస్ సర్కార్‌లో వేల కోట్ల కుంభకోణం ఆరోపణలు
- అదే దుబాయ్ కంపెనీని మళ్లీ ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- 2 వేల ఎకరాల డెవలప్‌మెంట్ ఒప్పందానికి సిద్ధం?
- రాష్ట్రానికి వచ్చేందుకు సుముఖత వ్యక్తంచేసిన ఎమార్ ప్రాపర్టీస్
- బౌల్డర్ హిల్స్ కేసు అనుకూలంగా పరిష్కరించాలని షరతు?
- ప్రాజెక్టు మీద ప్రత్యేక శ్రద్ధపై వెల్లువెత్తుతున్న అనుమానాలు › 6



### ఆ పది స్థానాల్లో ఉపఎన్నికలు తథ్యం!

- హైకోర్టు తీర్పుతో ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో వణుకు
- మంత్రి శ్రీధర్‌బాబు న్యాయస్థానం తీర్పును వక్రీకరిస్తున్నారు
- దానం శాశ్వతంగా మాజీ ఎమ్మెల్యేగా ఉండిపోవాల్సిందే
- మిగిలిన ఏడుగురిపై కూడా అనర్హత వేటు పడుతుంది
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద
- హైకోర్టు తీర్పు కాపీ అసెంబ్లీ కార్యదర్శికి అందజేత › 6

- పంటనష్టం పరిహారమెప్పుడు?



వర్షాలతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వ పరిహారం ఇంకెప్పుడిస్తారంటూ తాసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన కామారెడ్డి జిల్లా పెద్దకొడప్‌గల్ రైతులు

### రుణమాఫీ కాలేదని ఆత్మహత్యాయత్నం

- 20 రోజులక్రితం పురుగుమందు తాగిన జగిత్యాల రైతు సాగర్‌రెడ్డి
- పరిష్కారం చూపని అధికారులు.. మరోసారి సూసైడ్‌కు యత్నం
- అప్పుల బాధతో సిద్దిపేట జిల్లాలో కౌలురైతు బలవన్మరణం › 7









### 'వాల్మీకి' నిధులు కాంగ్రెస్ ప్రచారానికి!

- కర్ణాటక స్కాంలో దారిమళ్లిన సొమ్ము హైదరాబాద్‌కు
- తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మద్యం కొనుగోళ్లు
- ఈడీ చార్జ్‌షీట్‌లో వెలుగులోకి వచ్చిన కీలక విషయాలు
- మాజీ మంత్రి నాగేంద్ర పీఏ విజయ్ ఫోన్‌లో ఆధారాలు › 11
- మేం మొదటినుంచీ చెప్తున్నదే నిజమని తేలింది: కేటీఆర్